# సత్యవాక్కు

క్రైస్తవ మాస పత్రిక

THE WORD OF TRUTH

## మీకొక సదవకాశము !

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్య వాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులభముగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 20 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 15/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియ జేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

P.O. Box 80, KAKINADA, A.P 533 001.

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 11 | డిశంబరు 1990 | సంచిక 5


## సంపాదకీయము

### బైబిలు దేవుని నుండి కలిగినదా లేక మానవులనుండి కలిగినదా ?

### ( Is the Bible from God or Men ? )

[ గత సంచిక తరువాయి ]

**విజ్ఞానశాస్త్ర సంబంధమైన యధార్ధత :** బైబిలు విజ్ఞాన శాస్త్ర పాఠ్యపుస్తకము కాదు. (యేసుక్రీస్తు ద్వారా పాపమునుండి మానవుని రక్షించుటయే దీని గురి). విజ్ఞానశాస్త్రము యొక్క అనేక విషయాలను అది కలిగియుండుటను మనము గమనించగలము. విజ్ఞాన శాస్త్ర సంబంధముగా అది బోధించే అంశము యదార్ధమైనది. బైబిలు విజ్ఞాన శాస్త్రమునకు విరోధముగా నున్నదని చెప్పేవారున్నారు. కాని దాని విజ్ఞాన శాస్త్రసంబంధమైన సంపద బైబిలు దేవుని వాక్యమని ఋజువు చేయుచున్నది. నిజానికి బైబిలు విజ్ఞానశాస్త్ర విషయాలను ఎరిగిన గ్రంథము. విజ్ఞాన శాస్త్రము ద్వారా కనుగొనబడిన విషయాలను అది కలిగియున్నది. అవి కనుగొనబడక పూర్వము

కొన్ని వందల సంవత్సరాలకు ముందే బైబిలునందు విజ్ఞాన శాస్త్ర సంబంధమైన విషయాలు వ్రాయబడెను. ఈ విషయాలన్నీ బోధించే బైబిలు గ్రంథము యొక్క యదార్థత మనకు ఆశ్చర్యమును కలిగించు చున్నది.

'విజ్ఞాన శాస్త్రము' అను పదానికి 'జ్ఞానము' అని అర్థము. విజ్ఞాన శాస్త్ర మనేది దేవునిచేత నిర్మితమైన సంపూర్ణ చట్టాలలో మానవుని యొక్క పరిమితమైన, అసంపూర్ణమైన జ్ఞానముపై ఆధార పడిన కొన్ని సిద్ధాంతములు వాటియొక్క ఫలితమే గాని వేరొకటి కాదు. విజ్ఞానశాస్త్ర సంబంధమైన మానవ సిద్ధాంతాలతో బైబిలు ఏకీభవించుట లేదు (I తిమో 6 : 20) విజ్ఞానశాస్త్ర సంబంధమైన సిద్ధాంతాలతో బైబిలు ఏకీభవించినట్లయితే నిజమైన విజ్ఞానశాస్త్ర సంబంధమైన సిద్ధాంతాలతో మాత్రమే అది ఏకీభవించుచున్నది. సత్యము కనుగొనబడినప్పుడు అది బైబిలు నందున్నది. సత్యము ముందే బైబిలునందు బయలు పరచబడెను.

లోకము విశ్వము యొక్కయు మానవుని యొక్కయు ప్రారంభమును గూర్చి ఆసక్తిని కలిగియున్నది. ఈ ఆలోచన ఎక్కువగా చర్చించబడుచున్నది. మానవులచేత వ్రాయబడిన అన్ని గ్రంథాల కంటె ఆదికాండము నందలి మూడు వచనభాగాలు ప్రజల యొక్క ప్రశ్నలకు సంతృప్తికరమైన జవాబు నిచ్చుచున్నవి "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (వ-1) "దేవుడు వాటి వాటి జాతి ప్రకారము జీవముగలవాటిని భూమి పుట్టించును గాకని పలికెను. ఆ ప్రకారమాయెను" (వ-24) "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను...స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను" (వ-27 cf 2:7). క్రీస్తు చెప్పెను : "సృష్ట్యాది నుండి భగవంతుడు (దేవుడు) వారిని పురుషునిగాను స్త్రీగాను కలుగజేసెను" (మార్కు 10 : 6 cf I తిమో 2 : 13). మానవుడు చిన్న జంతువులనుండి

పరిణామము చెందినవాడు కాదు. అతడు దేవుని కుమారుడు (అ.కా. 17 : 28, 29). మన ఆత్మలకు దేవుడు తండ్రి (హెబ్రీ 12:9).

మానవుని ప్రారంభాన్ని గూర్చిన పరిణామ సిద్ధాంతము విజ్ఞాన శాస్త్రసంబంధమైనది కాదు. అది ఋజువుచేయ బడలేదు, ఋజువు చేయబడదు. నిర్జీవమునుండి జీవము ఉద్భవించలేదు. ఋజువులేకుండ అది అంగీకరింపబడుచున్నది. భూమి నిత్యమైనది కాదు. అది సృజింప బడెను. "ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలో సమస్తమును సృజించి..." (నిర్గమ 10:11). ప్రతి యిల్లును ఎవడైన ఒకనిచేత కట్టబడును. సమస్తమును కట్టినవాడు దేవుడే. ఇంటికంటె దానిని కట్టినవాడెక్కువ ఘనత నొందినట్టు..." (హెబ్రీ 3:4 cf 11:3). భూమియొక్క వయస్సు ఎవడును ఎరుగడు. బైబిలుకూడ దీనిని గూర్చి చెప్పుటలేదు. సర్వశక్తిమంతుడైన యెహోవా ఆదామును, అవ్వను సంపూర్ణముగ అంటే పూర్తిగా ఎదిగినవారిగ సృజించెను. అట్లే బొగ్గు ఖనిజములు అవి ఉన్న స్థితిలో సృజించెను. "యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను...ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్త 33:6-9). ఈ విషయము యదార్థము కాదని ఏ శాస్త్రజ్ఞుడు ఋజువుచేయలేదు.

బైబిలు స్పష్టమైనది, యదార్థమైనది. ఆదికాండము మొదటి అధ్యాయము సృష్టినిగూర్చి నిజమైన సమాచారము నిచ్చుచున్నది అది కల్పితము లేక కట్టుకథ కాదు. అది కల్పితమైతే అందలి ఏ భాగము నమ్మదగినది కాదుకదా! ఒక కట్టుకథ ఎక్కడ ప్రారంభింప బడునో, ఎక్కడ ముగించబడునో ఎవరు తీర్పు తీర్చగలరు! లేక ఏది సత్యము ఏది అసత్యము!

భూమి గుండ్రముగా నున్నదను సంగతి కొన్ని వేల సంవత్సరముల వరకు మానవుడు తెలిసికొనలేదు. క్రీస్తు పుట్టుకకు 700 సంవత్సరాల పూర్వము యెషయా యిట్లు చెప్పెను. "ఆయన భూమండలము మీద ఆసీనుడై యున్నాడు" యెష 40:22. ఇది విజ్ఞానశాస్త్ర సంబంధమైన భవిష్యత్ జ్ఞానము. పితరుడైన యోబు దేవుని గూర్చి మాటలాడుచు "శూన్యమండలము పైని ఉత్తర దిక్కునున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను. శూన్యముపైని భూమిని వ్రేలాడచేసెను" యోబు 26:7. ప్రతి బాలుడు, బాలిక భూమి గుండ్రముగా నున్నదని, అంతరిక్షములో నుండి శూన్యముపై వ్రేలాడుచున్నదని ఎరుగును. అంతరిక్ష యాత్రికులు భూమి చుట్టుతిరిగి వారి అంతరిక్ష నౌకలనుండి భూమిని చూసిరి. ఇట్టి భౌతిక సమాచారము ఖచ్చితముగా లేఖకులు బైబిలు గ్రంథమందు వ్రాయుట ఎట్లు సాధ్యమయ్యెను ? ఎవరైతే ఈ విశాల విశ్వాన్ని రూపకల్పనచేసి సృజించెనో ఆయన దైవావేశము ద్వారా లేఖకులకు తెలియజేసిన సమాచారము దైవ సంబంధమైన బయలుపాటు, అది పురాతన జ్ఞానము కాదు.

నిజమైన విజ్ఞాన శాస్త్ర సూత్రమేదీ దేవుని వాక్యానికి వ్యతిరేకముగా కనబడుటలేదు. బైబిలునందలి ఏ మాట కూడ వ్యతిరేకముగా నున్నట్లు ఏ శాస్త్రజ్ఞుడు కనుగొనలేదు. బైబిలు విజ్ఞానశాస్త్ర సంబంధమైన వాస్తవాలు పొందిక కలిగియున్నవి.

**అద్భుతములు :** అద్భుతములు బైబిలు యొక్క దైవావేశమునకు స్పష్టమైన ఋజువుగా నున్నవి. అద్భుతములు ప్రకృతి ధర్మమునకు విరుద్ధంగా జరిగే అతీతమైన కార్యాలు. ఉదాహరణకు ఒక గుడ్డివాడు వైద్య సహాయంతో స్వస్థపరచబడితే అది ప్రకృతి సంబంధమైనది. ఒక గుడ్డివాడు తక్షణమే స్వస్థత నొందితే (యోహాను

9వ అధ్యాయంలో వ్రాయబడిన గ్రుడ్డివానివలె) అది అద్భుతము లాజరును మృతులలోనుండి లేపుట అద్భుత కార్యము (యోహా 11) క్రీస్తు వర్తమానము దేవునినుండి కలిగినదని మానవులు ఆయనయందు విశ్వాస ముంచునట్లు క్రీస్తు అద్భుత కార్యములు జరిగించెను (యోహా 3:2, 20:30-31) అద్భుత కార్యములు జరిగించిన వారితో ఇతరులు అపొస్తలులు వారు అద్భుత శక్తి ద్వారా దేవుని వాక్యమును ప్రకటించిరి. వారి మాటలు "సూచక క్రియల చేతను మహత్కార్యముల చేతను" స్థిరపరచబడెను (హెబ్రీ 2 : 3-4) క్రీస్తు ఆరోహణము తరువాత "వారు వాక్యమును ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను" (మార్కు 16:20). అతడు దేవుని వాక్కు కలిగియుండెనని ఇశ్రాయేలీయుల యెదుట ఫరో యెదుట అద్భుతములు చేసి మోషే నిరూపించెను. (నిర్గ 4:1-9; 29-31 7,13 అధ్యాయములు). అద్భుతములు దేవుని వాక్యానికి ఆయన పంపిన వారికి నిజమైన దేవుని ముద్రిగా నున్నవి. బైబిలు నందలి అద్భుతాలతో పోల్చి చూసినప్పుడు నేను అద్భుతములు చేయునట్లు నటించుచున్న మనుష్యులు విలువ లేని వారుగ కనబడుచున్నాడు. అవి దుర్నీతిని పుట్టించు మహాత్కార్యములు (2 థెస్స 2 : 9) కాని దేవుని వాక్యమునందలి అద్భుతాలను బైబిలు వ్యతిరేకులు వ్యర్థముగా నిరాకరించుచున్నారు. వారే దానియొక్క దైవసంబంధమైన ప్రారంభమునకు ఋజువుగా ఉన్నారు.

గొప్ప నైతిక విలువలు నీతి సూత్రాలతో కూడినబోధ: లోకానికి తెలిసిన విధముగ బైబిలు గొప్ప నైతిక విలువలను నీతి సూత్రాలను కలిగియున్నది. సృష్టికర్తయైన దేవుని వెంబడించవలసిన గురుతర బాధ్యత మానవునిపై నున్నదను విషయాన్ని బైబిలు స్పష్టము చేయుచున్నది. మానవుడు యితరుల యెడల కలిగియుండ

వనిసిన బాధ్యత, తన యెడల తన బాధ్యత నిర్ణయింపబడినది. సమస్త మైన దుర్గుణమును విడిచిపెట్టి సద్గుణమును అలవరచుకొనవలెనని బైబిలు ఆజ్ఞాపించుచున్నది. తగిన స్థాయిలో గొప్ప జ్ఞానమును లోక మునకు అనుగ్రహించ గలిగిన నీతి సూత్రములు ఇందున్నవి. ఏరాజ్య మందు అట్టి గొప్ప నీతి సూత్రాలు లేవు. గ్రీకులుగాని, రోమనులు గాని అట్టి నీతి బోధలను చేయలేదు. మోషే ధర్మశాస్త్రమునకు మించిన న్యాయచట్టాన్ని ఎక్కడ మనం కనుగొనగలము? (నిర్గ 20) మోషే ఇట్టి గొప్ప జ్ఞానాన్ని, ఆధునిక యుగాల తత్వజ్ఞానంతో కూడిన న్యాయచట్టాన్ని ఎక్కడ పొందెను? కొండమీద ప్రసంగము నందలి నీతి బోధ (మత్త 5, 6, 7) "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము" (మత్త 22 : 36-40) అనే ఆజ్ఞ, మత్త 7 : 12లో వ్రాయబడిన బంగారు ఆజ్ఞ క్రీస్తునకు ఎక్కడ నుండి లభించెను? I కొరింథీ 13వ అధ్యాయములోని ప్రేమను గూర్చిన అందమైన కీర్తన (Beautiful Psalm) పౌలునకు ఎక్కడ లభించెను? దేవుని ప్రత్యేకమైన ప్రభావము చేతనేగాని మరో విధముగ ఇంత గొప్ప బోధ అనుగ్రహింపబడుట అసాధ్యము. బైబిలు ఎక్కడనుండి కలిగి నదో అదే సాక్ష్యమిచ్చుచున్నది..."నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియజెప్పు చున్నాను" గలతి 1 : 11.

## బైబిలునకు వెలుపలగల ఆధారములు

పలుకుబడి : బైబిలు బోధ ఎల్లప్పుడూ నైతికంగా ఘనతను, గొప్పస్థితిని అనుగ్రహించి పవిత్రపరచును. సార్వత్రికంగా అంగీక రింపబడిన ఈ క్రీస్తు మాట లేఖనములకు వర్తింపజేయబడినది. "వారి ఫలమువలన మీరు వారిని తెలిసికొందురు" మత్త 7 : 14. బైబిలు యొక్క ఫలము నేడు ఫలించుచున్నది. ఈ గ్రంథము వెళ్ళినచోట

నాగరికత ఉన్నత స్థితికి ఎత్తబడును. అది మంచి భర్తలను, భార్య
లను, కుమారులను, కుమార్తెలను, ఉద్యోగులను, పొరుగు వారిని
మరియు దేశాలను తయారు చేయుచున్నది. ఈ సత్యము గృహంలో
మధురానుభూతిని, మహిళలకు గౌరవాన్ని బాలలకు పవిత్రతను,
మానవునికి విమోచనమును అనుగ్రహించుచున్నది. ఈ గ్రంథము
యొక్క స్వభావము ప్రేమ, దయ మరియు మంచితనము. బైబిలు
యొక్క మంచి పలుకుబడి లోకములో లేని యెడల నివసించుటకు
లోకము విషాదకరమైనదిగా నుండును. అది కట్టుకథలు, అబద్ధ
మాటల సముదాయమయితే యిట్టి పలుకుబడిని మానవుల కివ్వలేదు.

మానవ నాగరికత, తత్వజ్ఞానము మరియు విజ్ఞాన శాస్త్రము
బైబిలు కంటె మంచివని కొందరు చెప్పుదురు. అలాగయితే ప్రపంచ
పటము ఈ క్రింది విషయాలను తెలియజేయుచున్నది. దేశాలయొక్క
చరిత్రను చదివినపుడు ఒకడు మానవ జ్ఞానము వారికి నైతిక విలువ
లను, పవిత్రతను ఇవ్వలేదని గ్రహించుము. చూడండి. దేవుని వాక్య
మెక్కడ ఉన్నదో, ఎక్కడ మానవులు దానిని ప్రేమించి విధేయు
లయ్యారో అక్కడ గొప్ప వ్యక్తులు, పవిత్ర స్త్రీలు, స్వేచ్ఛా స్వాతం
త్ర్యాలు మరియు గొప్ప ప్రభుత్వాలు ఏర్పడినవి. ప్రపంచంలో అభి
వృద్ధి చెందిన దేశాలేవి? అమెరికా మరియు బ్రిటన్. అక్కడ బైబిలు
తెరువబడి క్రీస్తు యొక్క మహిమ కొరకు అత్యుత్తమమైన సువార్త
పరిచర్య జరుగుచున్నది. చాలాకాలం చరిత్రగలిగి సగం అభివృద్ధిని
సాధించిన దేశాలేవి? చైనా, ఇండియా మరియు రష్యా. అక్కడ
బైబిలు ప్రజలకు దూరంగా ఉంచబడింది. ప్రపంచంలో సగభాగం
పాపములోను అవిశ్వాసములోను ఉన్నది. అక్కడ దేవుని వాక్యాన్ని
ప్రజలు పఠించుటలేదు, ప్రేమించుటలేదు, విధేయత చూపుటలేదు.
మానవాళి గొప్ప ప్రవర్తన కలిగి యుండునట్లు వారిని నడిపించగలిగిన

బోధ బైబిలునందున్నది. లోక సంబంధమైన జ్ఞానము మరియు నాగరికత హృదయాన్ని పవిత్రపరచ ప్రజలెట్లుండవలెనో వారికి త్రోవ చూపలేదు. ఆత్మ సంబంధమయిన అభివృద్ధికి సంతోషకరమయిన మానవ కుటుంబానికి మానవుల ద్వారా వ్రాయబడిన గ్రంథములన్నిటికంటె బైబిలు యోగ్యతలో మార్గదర్శకముగా నున్నది. మానవతత్వజ్ఞానము లన్నిటికంటె మానవ స్వభావాన్ని మంచికొరకు మార్చగలదు. ఈ గ్రంథమందలి నీతిబోధకు దూరంగా వేసే ప్రతి అడుగు ముందడుగు కాదుగాని ప్రకృతి సంబంధమయినది, సృష్టిని పూజించునది, అజ్ఞానమయినది. ఎవనైతే దేశాలలో బైబిలు పలుకుబడిని కించపరచునో అతడు మానవాళికి విరోధి. ఇంకా ఏ దేశమైతే బైబిలు బోధను చిన్నచూపు చూస్తుందో ఆ దేశము భయంకరమయిన ఫలితాలను చూస్తుంది.

అందుచేత బైబిలు దైవ సంబంధమయిన మూలమును కలిగియున్నదనుటకు దాని బోధయే ఋజువుగా నున్నది. బైబిలు దేవుని వాక్యమని నమ్ముచున్నామని చెప్పుటకు మాకెట్టి సంకోచములేదు. ఎందుకనగా అది గొప్ప మంచిని లోకంలో జరిగించి దానిని కొనసాగించుచున్నది.

## నాశనము కాని దాని తత్వము

బైబిలు ఇప్పుడు కలిగియున్న సంపూర్ణతను 2000 సంవత్సరాల క్రితమే కలిగియున్నది. మూలపడిన ఇతర గ్రంథాలవలె యిది లేదు. ప్రపంచమందలి ప్రతి గ్రంథానికికంటె ఎక్కువగా గౌరవించబడి, ఎక్కువగా ముద్రింపబడి అమ్ముడగుచున్నది. ఇతరగ్రంథాలన్నిటికంటె ఎక్కువ భాషలలోనికి ఇది తర్జుమా చేయబడినది. గ్రంథాలు మనుష్యులవలె పుట్టి, వ్యాపించి వెంటనే అంతమయి మరుగున పడినవి. అవి ఒకసారి ప్రయోజనకరమయినవైతే అంతకంటె మంచిగ్రంథాలు

వచ్చి వాటి స్థానాన్ని ఆక్రమించినవి. ఆలాగు బైబిలు విషయంలో జరుగలేదు. దాని వయస్సు దాని శక్తిపై ఎట్టి ప్రభావము చూపలేదు. అది ఎల్లప్పుడును జీవముతో ముందుకు కొనసాగుచున్నది (హెబ్రీ 4:12, రోమా 1:16).

బైబిలునకు విధేయులగుటకు ఇష్టపడని వారు బైబిలును తీవ్రముగ ఎదుర్కొనిరి. కాని దాని భయంకర శత్రువులను, కపటస్నేహితులను అది ఎదుర్కొని నిలిచింది. బైబిలుకంటె ఎక్కువగా ఏ గ్రంథం మానవుని వ్యతిరేకతకు గురి కాలేదు. దాని చరిత్ర విషయంలో మానవులు దానిని నాశనంచేసే ప్రయత్నాలను దాటి ముందునకు కొనసాగింది.

ఉదాహరణకు క్రీ.శ. 303లో డయొక్లీషియన్ అను రోమా చక్రవర్తి బైబిలును నాశనము చేయుటకు ఒక ఉత్తర్వును జారీచేసెను. అతడు తన గురిని నెరవేర్చ గలిగినట్లు అతడు తలంచెను. కాని 25 సంవత్సరముల అనంతరము కాన్‌స్టాంటిన్ అను కొత్త చక్రవర్తి ప్రభుత్వ ఖర్చులతో బైబిలు యొక్క 50 ప్రతులు తయారుచేయుటకు ఉత్తర్వులు జారీచేసెను. వాల్టెయిర్ అను ఫ్రెంచి భౌతికవాది క్రీ॥శ॥ 1776లో 100 సంవత్సరముల తరువాత బైబిలు అదృశ్యమగునని చెప్పెను. కాని అతడు మరణించిన 25 సంవత్సరముల తరువాత బ్రిటిష్ మరియు విదేశీ బైబిలు సొసైటీ స్థాపింపబడి, దీనిద్వారా ప్రపంచానికి మిలియన్ల బైబిల్లు అనేక భాషలలో అందించబడెను. 100 సంవత్సరముల అనంతరము అతడు అవిశ్వాస సంబంధమయిన వాఙ్మయాన్ని ముద్రించిన తన స్వంత అచ్చుయంత్రముపై బైబిలు ముద్రించబడెను. అతడు నివసించిన గృహము దేవుని వాక్యమును భద్రపరచుటకు ఉపయోగింపబడెను. వాల్టెయిర్ మరణించిన కాలంలో థామస్ జెఫర్‌సన్ అనునతడు "వెష్టరన్ వర్జీనియా" అను తన గ్రంథములో 50 సంవత్స

రాల తరువాత పురాతన గ్రంథాలుగల చోట్ల తప్ప అమెరికాలో బైబిలు కనపడదని చెప్పెను. థామస్పైన్ అనునతడు బైబిలు అంతాన్ని గురించి చెప్పెను. ఈ మనుష్యులందరు శరీరంతో ఉన్న మానవులు వెళ్ళే చోటికే వెళ్ళిరి గాని దేవుని వాక్యము ఇప్పటి వరకు జీవించుచున్నది. న్యూయార్కు నగరము నందలి బైబిలు సొసైటీవారు బైబిలు అందలి భాగములు మిళియన్ల కొలది ముద్రించి అమెరికా దేశమంతటికి విస్తరింపజేయు చున్నారు. ఈరోజు అమెరికాలో బైబిలు గ్రంథము గాని ఏదో ఒక వచన భాగముగల పత్రిక గాని లేని గృహము లేదు.

రాబర్ట్ జి. ఇంజర్ సోల్ (1833-1899) అను ముఖ్య భౌతిక వాది అమెరికాలో బైబిలును ఎక్కువగా విమర్శించెను. "మోషే తప్పిదములు" అను ఉపన్యాసముల నిచ్చెను. మనం మోషే పుస్తకాలు చదివినప్పుడు "ఇంజెర్ సోల్ తప్పిదములు" గ్రహించగలము.

నిజముగా బైబిలునకు వ్యతిరేకముగా శతాబ్దాల తరబడి క్రూర యుద్ధములు జరిగెను. బైబిలును నాశనము చేయు ప్రయత్నములు జరిగినను బైబిలు నిలిచేయున్నది. నాస్తికుల ద్వారా, అవిశ్వాసుల ద్వారా, విమర్శకుల ద్వారా హింసాత్మకమైన తుఫానుల నెదుర్కొని నిలిచియున్నది. యెహోవా తన గ్రంథమును శతాబ్దాల తరబడి భద్రపరచెను. "ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు" (మత్త 24 : 35). పేతురు ఇట్లు వ్రాసెను : "ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (I పేతు 1 : 23-25). విమర్శకులు వచ్చి గతించిపోయిరి. రాజ్యములు స్థాపింపబడి నాశనమైనవి. బైబిలు నిలిచియున్నది. బైబిలు కాలాంతమువరకు నిలుచును. ఏదీ దానిని నాశనము చేయలేదు. తప్పిదమును కనుగొనవలెనని శక్తినంతటిని ఉపయోగించి

ప్రయత్నించినను నేడు అది మన మధ్యనున్నది. ఒక కవి ఈ మాటలలో దానిని గూర్చిన సత్యమును అందముగా వివరించెను.

శతాబ్దాల తరబడి
అది నిలిచియున్నది
రాజ్యములు స్థాపించబడి నాశనమై మరుపబడినను
అది నిలిచియున్నది
నాస్తికులు దానిపై దాడిచేసినను
అది నిలిచియున్నది
భౌతిక వాదులు అపహాస్యము చేసినను
అది నిలిచియున్నది
అనుకరించి గేలి చేసేవారు గేలిచేసినను
అది నిలిచి యున్నది
అవిశ్వాసము దానిని విడిచిపెట్టినను
అది నిలిచి యున్నది
విమర్శకులు దాని దైవావేశమును నిరాకరించినను
అది నిలిచి యున్నది
మంటలు దానిని ఆవరించినను
అది నిలిచి యున్నది
కాలపు కోరలు కాటు వేసినను అది గాయపరచబడలేదు
అది నిలిచి యున్నది
అవిశ్వాసులు దాని అంతాన్ని గురించి చెప్పినను
అది నిలిచి యున్నది
దేవుని వాక్యము ఎల్లప్పుడును నిలుచును

(ఎ.జడ్. కోనార్డ్).

# ముగింపు

బైబిలు జీవముగల దేవుని సత్యవాక్యమని చెప్పుటకు ఈ విషయాలు తిరుగులేని ఆధారములు: 1. దోషరహితమైనది 2. ప్రవచనములు నెరవేరినవి 3. విజ్ఞానశాస్త్ర సంబంధమైన యథార్థత 4. అద్భుతములు 5. గొప్ప నైతిక విలువలు, నీతి సూత్రములతో కూడిన బోధ 6. గొప్ప పలుకుబడి 7. నాశనముకాని దాని తత్వము.

బైబిలు మానవునికి దేవుడిచ్చిన సంపూర్ణమైన, పవిత్రమైన మరియు దోషరహితమైన దేవుని బయలుపాటు. దానిని సరిచేయవలసిన అవసరములేదు. అందలి ఆజ్ఞలను మనము ప్రేమించి విధేయులము కావలసియున్నది. మానవునికొరకేది ఉత్తమమో దేవునికి మాత్రమే తెలియును. ఈ రోజులలో బైబిలు మానవుల కెంత సన్నిహితముగా నున్నదో మొదటి శతాబ్దమందు కూడ అల్లే ఉన్నది. అన్ని కాలములలోను మానవులందరినీ నడిపించుచున్నది. దైవావేశమువలన కలిగిన లేఖనము "ప్రతి సత్కార్యమునకు సంపూర్ణముగా" సిద్ధపరచును (2 తిమో 3 : 17). మన విశ్వాసమునకు బైబిలు మాత్రమే అధికారముతో కూడిన కట్టడలను కలిగియున్నది. అదే మన విశ్వాస ప్రమాణ పుస్తకము. సంఘముయొక్క క్రమశిక్షణకు అవసరమైన గ్రంథము. మన ఐక్యతకొరకు ప్రభువు నిర్దేశించిన అధికారికమైన గ్రంథము ఇదే. యేసుక్రీస్తుద్వారా మానవులు విమోచన పొందుటకు దేవుని సంకల్పము అందు బయలుపరచబడెను (రోమా 3:23; యోహా 3 : 16). ఆఖరి దినమున ఈ గ్రంథము మనకు తీర్పుతీర్చును (యోహా 12:48; ప్రక 20:11-13; 2 కొరింథీ 5:10).

బైబిలు మానవునియొక్క ప్రారంభాన్ని, స్వభావాన్ని మరియు బాధ్యతను తెలియజేయుట మాత్రమే గాక సమాధి తరువాత జీవితాన్ని చూపించిన టెలిస్కోపు మనము త్వరగా ఈ జీవితమునుండి

వెడలిపోవుదుమని మన మెరుగుదుము. కాని తరువాత ఏమిటి? యోహానుకు బయలుపాటు కలిగిన దర్శనము వలన గొఱ్ఱెపిల్ల రక్తములో విమోచనపొందిన మానవునికి తన ఆత్మకు నిత్యనివాసమే పరలోకమను సంగతి మనము గ్రహించగలము (ప్రక 7:9-17, 21, 22 అధ్యా). బైబిలు దైవసంబంధమైనదనే నమ్మకములేని యెడల మన భవిష్యత్తు చీకటిలో నుండును, మనకు నిరీక్షణ ఉండదు. లేఖనాలలో "జీవమును అక్షయతను" గూర్చిన వర్తమానము కనపడును (2 తిమో 1:10 cf కీర్త 23).

అందువలన మనుష్యులు గొప్ప శక్తిద్వారా నడిపింపబడకుండ బైబిలును వ్రాయలేరని మనము నమ్ముచున్నాము. ఒక మానవుడు ఇట్టి గ్రంథాన్ని వ్రాయలేదు. బైబిలు ప్రపంచమునందు అద్భుతమైన గ్రంథము (కీర్త 119 : 129). అది గ్రంథాలకే గొప్ప గ్రంథము. వాఙ్మయ విశ్వంలో సంచరించే గ్రహాలన్నిటికంటె ఎక్కువగా ప్రకాశించుచు సూర్యుని పోలియున్న గ్రంథము బైబిలు మాత్రమే. మనమందలి ఆజ్ఞలను గౌరవించి విధేయులమైన యెడల ఒక మధురమైన దినమున పరలోకము మన గృహమగును.

ఈ పురాతన గ్రంథము దేవుని మనస్సును, మానవుని స్థితిని, రక్షణా సంకల్పమును, పాపుల అంతమును మరియు విశ్వాసుల ఆనందమును కలిగియున్నది. దాని చరిత్రలు వాస్తవాలు. దాని బోధలు పరిశుద్ధమైనవి. దాని ఆజ్ఞలు అమలులో ఉన్నవి మరియు దాని నిర్ణయాలు మారనివి. జ్ఞానివగుటకు దానిని పఠించుము, క్షేమంగా నుండుటకు దానిని నమ్ముము, పరిశుద్ధముగా నుండుటకు దానిని ఆచరించుము నిన్ను నడిపించుటకు అది వెలుగు, నిన్ను జీవింపజేయుటకు ఆహారము, నిన్ను సంతోషపరచుటకు అది ఆదరణయై యున్నది. అది ప్రయాణికుని పటము. యాత్రికుని చేతికర్ర, నావికుని దిక్సూచి, సైనికుని

ఖడ్గము మరియు క్రీస్తవుని చట్టము. ఇక్కడ పరదైసు పునరుద్ధరింపబడెను. పరలోకము తెరువబడెను. పాతాళలోక ద్వారములు మూయబడెను. దాని గొప్ప మూర్తి క్రీస్తు. మన మంచి దాని సంకల్పము మరియు దేవుని మహిమ దాని అంతము. అది మనస్సును నింపును. హృదయమును పరిపాలించును మరియు పాదములకు త్రోవచూపును. నిదానముగా తరచుగా, ప్రార్థనా పూర్వకముగా దానిని పఠించుము. అది సంపదలకు గని, మహిమతో నిండిన పరలోకము మరియు ఆనంద నది. అది నీకు జీవమునిచ్చును. తీర్పుదినమున తెరువబడును. అది నిరంతరము జ్ఞాపకము చేసికొనదగినది. గొప్ప బాధ్యతలందు కలవు. అది శ్రమపడిన వారికి గొప్ప బహుమాన మిచ్చును. అందలి పరిశుద్ధమైన వాటిని అల్పమైన విషయాలుగా భావించు వారిని శిక్షించును.

సమాప్తము

— పెర్రి బి. కోలిమ్.

---

## దేవుడున్నాడా?

దేవుడు లేడు అని నేటి మానవులలో కొందరైన నాస్తికుల నమ్మకం. అశాశ్వతమైన శాస్త్రజ్ఞానాన్ని ఆధారం చేసుకొని దేవుడు లేడు అనుట వెర్రితనమేగాక మరి ఏమగును! "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు. వారు చెడిపోయినవారు అసహ్య కార్యములు చేయుదురు (కీర్తన 14 : 1, 10 : 4) మనము నివసించుచున్న భూమి అంతరిక్షములో సూర్యుని చుట్టూ తిరుగుచూ తనచుట్టూ తాను ఒక నిర్ణీత కక్ష్యలో ఏ ప్రమాదము లేకుండా పరిభ్రమిస్తున్నది. అదే రీతిగా సూర్యుని చుట్టూ మరికొన్ని గ్రహములు వివిధ మార్గములో క్రమముగా పరిభ్రమించునట్లుగా స్థిరపరచినవాడు దేవుడే అని మేము

నమ్ముచున్నాము. భూమినుండి ఇంచుమించు బుధుడు 32 కోట్లు, శుక్రుడు 26 కోట్లు, కుజుడు 40 కోట్లు, బృహస్పతి 96, శని 165 కోట్లు ఇంద్రుడు 313 కోట్లు వరుణుడు 465 కోట్ల, యమగ్రహము 725కోట్ల కి. మీ. గరిష్ట దూరముగలదు. ఈ విధముగా తొమ్మిది గ్రహములతో కూడిన వ్యవస్థనే సౌరవ్యవస్థ (పాలపుంత, గెలాక్సీ, నెబ్యులా) అని అంటారు. (కీర్తన 19:1-4) (యోబు 12:7-10).

గంభీరమైన ఈ విశ్వాన్ని నడిపించుటకు ఏ మానవుని శక్తి, మేధస్సు, విజ్ఞానము ఏ మాత్రమును సరిపోవు. "ఆయన (దేవుడు) శాశ్వత కాలజ్ఞానమును నరుల హృదయ మందుంచి యున్నాడుగాని దేవుడు చేయు క్రియలను పరిశీలనగా తెలుసుకొనుటకు అది చాలదు అని జ్ఞానియైన సొలొమోనురాజు నుడివెను (ప్రసంగి 3 : 11). దేవుడు ప్రతి వస్తువును దానిదాని పని నిమిత్తం కలుగజేసెను." (సామె 16 : 4). దీని కాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు. ఆదికాండము 1వ అధ్యాయమును మనము ధ్యానించిన యెడల సృష్టిని గూర్చిన క్రమము మనకు కళ్లకు కట్టినట్టుగా కాన్పించును. దేవుడు వెలుగును సృజించెను. అది మానవుని ఉనికిని తెలియజేయుటకు, ఆకాశము వాతావరణము నిచ్చుటకు, సూర్య, చంద్ర, నక్షత్రములను కాలములను, సమయములను తెలుపుటకు, పక్షులు, పశువులు జలములు, చెట్లు, పురుగులు, అడవి జంతువులు మానవుని ఆహారము కొరకు దేవుడు ఏర్పాటు చేసెను. ఈ సృష్టి అనంతరము తన పోలిక చొప్పున స్త్రీనిగాను, పురుషునిగాను నరులను సృజించెను (ఆది. కా. 1:20-31, యెషయా 45 : 12).

మానవుని నివాసము కొరకు దేవుడు భూమిని మాత్రమే ఏర్పరచెను. ఎందుకనగా ప్రాణులకు అవసరమైన గాలి, నీరు, అనుకూల శీతోష్ణ స్థితి ఉండేటట్లుగా దేవుడు భూమిని సిద్ధపరచాడు.

దేవాదిదేవుడు ఈలాగున సెలవిచ్చెను. "ఆకాశములకు సృష్టికర్తయైన దేవుడు భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా నుండునట్లు ఆయన దానిని సృజింపలేదు. నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను" (యెషయా 45:18). మహోన్నతుడైన దేవుడు దేవుడులేడను బుద్ధిహీనులకు పరిశుద్ధమైన యిర్మీయాద్వారా ఒక చక్కని గంభీరమైన మందలింపు చేయుచున్నాడు. "కన్నులుండియు చూడకయు చెవులుండియు వినకయు నున్న వివేకములేని మూఢులారా, ఈ మాట వినుడి. సముద్రము దాటలేకుండునట్లును, దాని తరంగము లెంత పొర్లినను అవి ప్రబలలేకయు, ఎంత ఘోషించినను దాని దాటలేకయు ఉండునట్లును నిత్య నిర్ణయముచేత దానికి ఇసుకను సరిహద్దుగా నియమించిన నాకు మీరు భయపడరా! నా సన్నిధిని వణకరా" (యిర్మీయా 5 : 21-24). భూమి కదలును అని ఆయనే చెప్పియున్నాడు (కీర్తన 99 : 1). శూన్యముపైని ఆయన భూమిని వ్రేలాడజేసెను (యోబు 26:7).

ప్రియ మిత్రులారా దేవుని ప్రమేయం లేకుండా ఈ సృష్టి జరుగలేదని దైవలేఖనములనుండి మనము ఇంతవరకూ నేర్చుకున్నాము. నిర్మాత లేకుండా ఏ వస్తువూ రూపించబడదు. ఉదా: సైకిల్ను 1812 లో స్కాట్లాండ్ దేశస్థుడైన "మెక్ మిల్టన్ నిర్మించెను. అదే విధముగా 1879 లో ఇటలీ దేశస్థుడైన మార్కోని రేడియోను కనుగొనెను. మరి పరిణామ సిద్ధాంత ప్రకారము సైకిల్, రేడియో వాటి కంతటికవే ఉద్భవించినవా? ఆలోచించండి. "ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" (కొలస్స 1:17). ఆయనే అందరికిని జీవమును ఊపిరిని సమస్తము దయచేయువాడు కనుక అటువంటి సర్వశక్తిమంతుడైన దేవుని దివ్యవాక్కులను ఈ దినమునుంచే విని విశ్వసించి మీ పాపముల నిమిత్తం మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము

బాప్తిస్మము పొంది, ఆయన (క్రీస్తు) సంఘములో చేర్చబడుదురని ఆశించుచున్నాను. రేపటికి వాయిదా వెయ్యొద్దు సుమా (అపొ. కా. 14:15-17) (మార్కు 16:16). దేవుడున్నాడు, నిత్యం ఉండు వాడు ఆయనే. "నేను ఉన్నవాడను అను వాడనై యున్నానని మోషేతో చెప్పెను" (నిర్గమ 3:14). ఇది సత్యం.

—పి. చంద్రశేఖర్, ధవళేశ్వరం.

---

## దేవునికి అనుకూలమగు సజీవ యాగము

నిజమైన భారతదేశం గ్రామీణ ఇండియా 80% జనాభా పల్లెలలో నివసించుచున్నారు. సోదరుడు జాన్ కార్లస్ బెయిలీగారు ఈ వాస్తవికతను ఎరిగినవారై కోట్లకొలది భారతీయుల నిజమైన ఆధ్యాత్మిక స్వాతంత్ర్యమును గ్రహించి మారుమూలల గ్రామాలకు వెళ్ళి సత్యమునే గాని మరేమియు బోధించలేదు. అదే సమయములో భారతదేశములోని పేదరికమును, నిరక్షరాస్యతను, అనారోగ్యమును, కులతత్వాన్ని, నిరుద్యోగమును మరియు అనేక కొరతలను చూచి చలించిపోయారు. అయితే ముఖ్యముగా, ఆర్థికముగా, సాంఘికముగా, రాజకీయముగా వెనుకబడ్డ వీరికి సత్యమును బోధించుచు, మన దేశస్థులు ఎదుర్కొను సమస్య లన్నియు కేవలం తాత్కాలికమనియు, వీటన్నిటిని అధిగమించుటకు క్రీస్తు ఈ లోకమునకు మంచి చేయుటయే కాకుండ (అపొ. కా. 10:38) అత్యున్నతమైన, శాశ్వతమైన సువర్ణ సందేశమును యిచ్చి నిత్యానందమును పొందుటకు, ముఖ్యముగా పేదలకు ఈ సువార్తను ప్రకటించుటకు ఈ ప్రపంచానికి వచ్చారు (లూకా 4:18). అంతేకాకుండ భారతీయులకు గూడ నిత్యత్వమును యిచ్చుటకు ఈ లోకమునకు శరీరధారియై వచ్చినారు (యోహాను 1:14). ఇకమీదట ఆకలియైనను, దాహమైనను ఉండదు. సూర్యుని

ఎండయైనను, ఈదురుగాలియైనను వారికి తగులదు. ఏలయనగా సింహా
సన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై జీవముగల బుగ్గల
యొద్దకు వారిని నడిపించును. దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్ప
బిందువును తుడిచివేయును (ప్రకటన 7:16, 17). మరణము ఇక
వుండదు. దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక వుండదు (ప్రక
టన 21 : 4) అని బోధించెను. అయినను సో॥ బెయిలీగారు అనాధ
శరణాలయములను, విధవల వసతి గృహములను, కుష్ఠురోగుల కాలనీ
లను, అన్నిటికంటే ముఖ్యంగా బైబిలు పాఠశాలలను నెలకొల్పిరి.
అందువలననే ఈ శక్తివంతమైన ఈ అంతర్జాతీయ బోధయందు విధే
యతతో కూడిన విశ్వాసమును గూర్చి నొక్కి వక్కాణించిరి.
500,000 కంటే ఎక్కువమంది సువార్తకు విధేయులై 3000 కంటెను
ఎక్కువైన క్రీస్తు సంఘములో స్థాపింపబడుటకు సరాశము చేసిరి.
బెయిలీగారు తన 60, 70 దాటిన వయసులో తన పూర్ణ శక్తిసామ
ర్థ్యములను ఐదుతలాంతులు, రెండు తలాంతుల వారివలె నూతన
నిబంధన క్రైస్తవవ్యాప్తికి పాటుపడ్డారు. మన జాతి పితామహులైన
గాంధీ ఆశయమునకు తగిన రీతిగా భారతదేశములో నిరుపేదల యిం
డ్లలో జీవించి వారి సుఖదుఃఖములలో సమానముగా పాలు పొందిరి.
దోమలు, నల్లులు, ఈగలు, చీమలు మొదలగువాటికి బలిఅయినారు.
అపొస్తలులైన పౌలువలె బెయిలీగారు ప్రకృతి వైపరీత్యములైన
తుఫాను వరదలకు, మలమల మాడిపోవు మే, జూన్ నెలల ఎండలకు
ఆహుతి అయినారు. 1990 మేలో సంభవించిన దారుణమైన తుఫాను
వలె 1969 మేలో ఉత్తర ఆంధ్ర కోస్తాలో ఒకటి సంభవించినది.
సో॥ బెయిలీగారు పయనించుచున్న రైలుబండి ఇటు అటు పోని
ప్రచండమైన తుఫానుకు గురియైనది. రెండు రోజులు అన్నపానీయ
ములు లేకుండ ఆ బండిలోనే వుండిపోవలసిన అగత్యత ఏర్పడినది.
పౌలువలె బెయిలీగారు ప్రాణాపాయములకు లోనుకావలసి వచ్చెను.

నెల్లూరులోని ఒక సరస్సులో బాప్తిస్మమిచ్చుచుండగా ఆ గ్రామము నకు చెందిన ఒక హైందవ ఉన్మాది ఆయనను తుపాకీతో కాల్చుటకు గురిపెట్టెను. దానికి బెయిలీగారు వెరవనివారై తన రొమ్మున కాల్చ మని సవాలుచేసారు. ఆ ఉన్మాది తన్మయుడై తన రాక్షస హృదయ మును మార్చుకొని వెంటనే బెయిలీగారిచేతనే బాప్తిస్మము పొందాడు.

సో॥ జె.సి. బెయిలీగారు 1963లో భారతదేశమునకు క్రొత్త నిబంధన క్రైస్తవ్యమును మొదటిసారి తెచ్చారు. ఒక భారతీయుడు 1925 లోనే తెచ్చాడు కాని అది సఫలము కాలేదు. 1989 సం॥వరకు తన 87వ ఏట వరకు ఈ పునరుద్ధరణ ఉద్యమమును దిగ్విజయముగా బెయిలీగారు నాయకత్వమును వహించిరి. హిందూదేశ చరిత్రలో, మతసంబంధమైన శీర్షికలో ఒక నూతన అధ్యాయమును ప్రారంభిం చిరి. కేవలము సామాన్య హైందవులను, క్రైస్తవేతరులను, మత శాఖలవారినే కాకుండ, నాస్తికులను, కమ్యూనిష్టులను, వితండవాదు లను విమర్శకులను బైబిలు వ్యతిరేకులనుగూడ సువార్తకు విధేయులగు నట్లు క్రైస్తవ్యములో మంచి విశ్వాసులుగా కొనసాగుటకు దోహ దము చేసినారు. దేవునికి స్తుతులు. సోదరులు సి.యఫ్. స్కాట్‌గారు, జె.బి. ట్రొటరుగారు, పెర్రి కోతమ్‌గారు, జాన్ బెయిలీ, బిల్ పార్క్స టన్‌గారు కీ॥శే॥ జిమ్ జాన్సన్‌గారు మరియు అనేక అమెరికా, కెనడా దేశ బోధకులద్వారా మాత్రమే కాకుండ మన దేశములోని సో॥జాషువా గూటంగారు, సో॥ నెహెమ్యా గూటంగారు వారి కుటుంబములోని వారిద్వారాను, 3000 మందికంటె ఎక్కువగానున్న తదితర భారతీయ బోధకులద్వారా క్రీస్తు శాసించిన మహా ఆజ్ఞను దిగ్విజయముగా సఫలీకృతము చేయుచున్నారు. దేవుడు ఆ సో. జె.సి. బెయిలీగారికి ఆయు రారోగ్యములను ప్రసాదించి, ఈ సంవత్సరము కూడ మన దేశమునకు వచ్చుటకు బలమునిచ్చి కాకినాడలోని "బెయిలీ జ్ఞాపకార్థ భవన

మును" ప్రారంభోత్సవమును గావించుచున్నందులకు మనమెంతో కృతజ్ఞులము, ఒక్క మాట సో॥ బెయిలీగారి త్యాగములో సగము భరించుటకు ఆయన అర్ధాంగి సోదరి మిర్టల్ బెయిలీగార్కి పదివేల జేజేలు. ఆమె వ్రాసిన "ఎవిడెన్సెస్ ఆఫ్ ది పర్సనల్ టచ్"(The Evidences of the Personal Touch) దీనికి మచ్చుతునక. "ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి" (రోమా 10:15).

—జాషువా గూటం, కాకినాడ.

---

## కాకినాడ బిల్డింగు విరాళముల జాబితా

ఈ దిగువ నుదహరించిన సత్యవాక్య శ్రేయోభిలాషులు కాకినాడ భవన నిర్మాణము నిమిత్తము తమ అమూల్యమైన విరాళము నిచ్చిరి. ఇచ్చిన వారందరికీ మా హృదయపూర్వక వందనములు, డిశంబరు 10వ తేదీ నాటికి ఈ నూతన భవనమును తెరచి ప్రభువు పనికి ఉపయోగించుట కారంభించెదము, భవన నిర్మాణము సంపూర్తి యగుటకు ఇంకా చాల ద్రవ్య మవుసరము, గాన మాతో కలసి దయచేసి ప్రార్థించ మనవి :-

| | |
|---|---|
| షేక్ జాన్, కొత్తరెడ్డిపాలెం | 10-00 |
| P. సూర్యనారాయణ, నరసాపురం, అనంతపురంజిల్లా | 20-00 |
| A. ఇశ్రాయేలురాజు, హైదరాబాదు | 100-00 |
| జానకిపేట క్రీస్తుసంఘం, అమలాపురం<br>Bro. B. ధనరాజుగారి ద్వారా | 1000-00 |
| బందిలి కొండలరావు, నూతిరామన్నపాలెం | 100-00 |
| కామవరపుకోట క్రీస్తుసంఘం,<br>R. డేవిడ్ లీవింగ్‌స్టన్‌గారి ద్వారా | 100-00 |

| | |
|---|---|
| A. కాసు, పాలకొల్లు | 250-00 |
| Ch. దేవదానం, గాలగూడెం, నల్గొండ | 100-00 |
| Y. P. కెజియా, విశాఖపట్నం | 50-00 |
| పాచిపెంట ఏరియా క్రీస్తుసంఘములు<br>తామస్ గూటంగారి ద్వారా | 555-00 |
| L. J. ఆరోగ్యం, హైదరాబాద్ | 200-00 |
| Ch. ఏసుదాస్, ఎంట్రికోన | 50-00 |
| S. P. పరమ్, గుజరాత్ | 25-00 |
| P. దేవానందం, హార్దగిరి, కర్నూలుజిల్లా | 50-00 |
| కోలా ఆనంద్, పాచిపెంట | 10-00 |
| తిరువూరు క్రీస్తుసంఘము<br>Bro. ఇందుపల్లి ఇశ్రాయేల్‌గారి ద్వారా | 612-95 |
| పొదిలి మరియు కనిగిరి క్రీస్తుసంఘములు<br>Bros. T. హెన్రీపాల్, T. ఆశీర్వాదముగార్ల ద్వారా | 150-00 |
| భూపతిరాజు సూర్యకాంతం, దొంతికుర్రు | 20-000 |
| బొక్కా పుష్పవతి, కొప్పిగుంట | 10-00 |
| గుబ్బల సత్యవతి, కొప్పిగుంట | 10-00 |
| బడుగు మరియమ్మ, పల్లంకుర్రు | 10-00 |
| నిజామాబాద్ క్రీస్తుసంఘము<br>Bro. N. లైటస్‌గారి ద్వారా | 1000-00 |
| R. బెన్నారావు, ఖర్గపూర్, వెస్ట్ బెంగాల్ | 100-00 |
| హైదరాబాదు క్రీస్తు సంఘము<br>Bro. T. V. సామ్సన్‌రాజుగారి ద్వారా | 3,116-00 |
| బడుగు క్రిష్ణవేణి, నీలపల్లి, యానాం | 20-00 |
| E. జాన్ విజయ్ కుమార్, ఇస్లాంపేట, కొవ్వూరు | 25-00 |
| M. ఆల్‌ఫ్రెడ్, పేరువంచ, ఖమ్మం | 50-00 |

| | |
|---|---|
| S. సుందరరావు, గోరెగాం ఈస్ట్, బొంబాయి | 50-00 |
| K. S. రావు, జరుగుమల్లి, శ్రీకాకుళంజిల్లా | 20-00 |
| N. వందనం, సత్తెనపల్లి, గుంటూరు | 100-00 |
| K. జీవానందం, అనకాపల్లి | 1000-00 |
| A. క్రిస్టొఫర్, కాకినాడ-H. P. O. | 25-00 |
| P. ఆశీర్వాదం, పెదప్రగడ | 300-00 |
| M. సుందరరావు. ముకుందరావుపేట, బాపట్ల | 116-00 |
| A. జ్ఞానప్రకాశం, కృష్ణసముద్రం, చిత్తూరుజిల్లా | 100-00 |
| V. గారయ్య, ప్రగతినగర్, బిలాస్‌పూర్ | 50-00 |
| P. చంద్రరావ్, చాగల్లు | 116-00 |
| K. థామస్, మోతుగూడెం, ఖమ్మంజిల్లా | 20-00 |
| Ch. నాగరత్నమ్మ, వెంకటపాలెం, మంగళగిరి | 100-00 |

---

## బైబిల్ క్విజ్
## ( Bible Quiz )

I ఈ మాటలు ఎవరు చెప్పారు ?

1. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి. నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది. దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే".

2. ఆయనను ఎరిగి యున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు. వానిలో సత్యములేదు."

3. "నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదు మని తెలిసికొని. మీలో అనేకులు బోధకులు కాకుండుడి"

4. "మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి."

5. "అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను. ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడుగాని తన్ను తానే మెచ్చుకొను వాడు యోగ్యుడు కాడు."

II ఈ వచన భాగాల యొక్క రిఫరెన్సులు ఇవ్వగలరా ?

1. "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను."

2. "ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవ డైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము."

3. "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు అజ్ఞానులవలెకాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి."

4. "నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను."

5. "ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకని యెడల ఒకడు మిక్కుటమైన ప్రేమ గలవారై యుండుడి."

III సరయిన జవాబును గుర్తించుము.

1. యేసు అనగా

1. అభిషిక్తుడు 2. రక్షకుడు 3. హెచ్చరిక పుత్రుడు.

2. సబ్బాతు అనగా

1. శనివారం 2. ఆదివారం 3. శుక్రవారం

3. సంఘము అనుపదము "ఎక్లీషియా" అనుపదము నుండి ఉద్భ
వించినది. అది ఏది ?

1. లాటిన్ 2. హెబ్రీ 3. గ్రీకు

4. క్రీస్తు సంఘం ఈ సంవత్సరంలో యెరూషలేములో ప్రారం
భించబడెను.

1. క్రీ॥శ 33వ సం॥ 2. క్రీ॥పూ 33 సం॥ 3. 1468 సం॥

5. ప్రభురాత్రి భోజనములో క్రీస్తు శరీరమునకు గుర్తుగా ఉపయో
గించేది.

1. కేక్ 2. రొట్టె 3. బిస్కట్.

IV నిర్వచింపుము.

1. పాపము. 2. సద్దూకయ్యులు. 3. ద్రాక్షారసము.
4. క్రైస్తవుడు. 5. రాజ్యము.

V. సంఘమునుగూర్చిన ప్రశ్నలు.

1. సంఘము ముందు ఎవరిచే నిర్ణయింప బడెను?
2. సంఘము క్రీస్తు నామమును ఎందుకు ధరించవలెను?
3. క్రీస్తు సంఘ స్థాపననుగూర్చి బైబిలునందు మనము ఎక్కడ
చదువగలము?
4. క్రీస్తు సంఘ విశ్వాస ప్రమాణము ఏమి?
5. సంఘము అనునది బైబిలునందు ఏ రెండు భావములతో
కన్పడును?

VI జవాబు చెప్పవలసిన మరి కొన్ని ప్రశ్నలు.

1. ప్రభురాత్రి భోజనములో పాలు పుచ్చుకొనకుండ ఒకడు నమ్మకమైన క్రైస్తవ జీవితమును జీవించగలడా?
2. చిన్నపిల్లలకు బాప్తిస్మ మివ్వవచ్చునా? ఎందుకు?
3. బైబిలు చరిత్రయందు మూడు యుగములున్నవి. అవి ఏవి?
4. సంఘములో స్త్రీలు ఎలావుండాలి?
5. బైబిలునందు మొత్తం ఎన్ని పుస్తకాలున్నవి?

VII ఔనా ? కాదా ?

1. దైవారాధన యందు సంగీతము ఉపయోగించ వచ్చును.
2. క్రీస్తు సంఘసభ్యుడు కానివారు రక్షించబడును.
3. మనము దేవునికి కానుకలిచ్చుట ఆరాధనలో ఒక భాగము.
4. అపొస్తలుల కార్యము అను గ్రంథమును లూకా వ్రాసెను.
5. పెంతెకొస్తు అనగా సంఘము.

VIII ఖాళీలను పూరింపుము

1. —— —— అని నన్ను పిలుచు ప్రతివాడును —— రాజ్యములో ప్రవేశింపడు గాని —మందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును (మత్తయి 7:21).
2. మనము —— యున్నలాగున, వారును —— యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన —— ను నేను వారికి ఇచ్చితిని (యోహాను 17 : 22).
3. పేతురు - మీరు —— పొంది —— ప్రతివాడు —— నామమును —— పొందుడి. అప్పుడు మీరు —— అను వరము పొందుదురు (అపొ. కా. 2:38).
4. మెలకువగా —— విశ్వాసమందు నిలుకడగా —— పౌరుషముగల వారై —— బలవంతులై —— మీరు చేయు కార్యము లన్నియు ప్రేమతో —— (1 కొరింథీ 16:13).
5. మీరు —— ఆలయమై యున్నారనియు, —— ఆత్మ మీలో

## IX. తప్పు లేక ఒప్పు

1. బైబిలు దైవావేశము వలన వ్రాయబడిన గ్రంథము (II తిమోతి 3:16-17, II పేతురు 1:20-21).
2. క్రైస్తవులు అన్ని మతస్థులలోను సహవాసము కలిగి యుండవలెను (1 కొరింథీ 10:20).
3. క్రైస్తవుడు మేలుచేయుటలో విసుగవలెను (II థెస్స 3:13).
4. క్రైస్తవులు పదిలో నొకటి ఇవ్వనవసరము లేదు.
5. క్రీస్తుసంఘము ఆయన పెండ్లి కుమార్తెయై యున్నది (మత్తయి 25వ అధ్యాయము)

—ఇసుకపట్ల ఇశ్రాయేల్, కాకినాడ.

(జవాబులు వచ్చే సంచికలో)

---

Regd. No.H /KD—45/KD H.O.

*From*
**SATYA WAKKU**
P.O. Box 80
KAKINADA 533 001

No.

To